
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 8 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వర్ణ చిత్రాల ప్రదర్శనకు విశేష స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు: బాక్సర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆజాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధుల చిత్ర పటాల ప్రదర్శన కు రెండవ రోజు విశేష స్పందన కనిపించింది. సోమవారం ఈ ప్రదర్శనకు నగరంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు తమకు కొంతమంది స్వతంత్ర సమరయోధులు తెలుసని ఇంత మందిని చూడడం తమకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని వారు తెలిపారు. ఇక్కడికి వచ్చి చాలా కొత్త విషయాలు తెలుసుకున్నామన్నారు. వచ్చిన విద్యార్థులకు స్వతంత్ర సమరయోధుల చరిత్రను ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహ్మద్ వివరించారు. ఈ చిత్రప్రదర్శన 8వ తేదీన ముగిస్తుందని ఆజాద్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు. ఆజాద్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ - రూరల్ నియోజకవర్గంలో ముగిసిన ప్రజా పోరు యాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు : కార్పొరేషన్ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆగస్టు 2వ తేది నుంచి ఆరు రోజుల నుంచి సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం ప్రజా పోరు యాత్రను చేపట్టింది. సోమవారం 1,2, 3 డివిజన్ల ప్రాంతాల్లో ఈ ప్రజా పోరు యాత్ర నిర్వహించి చివరగా మూడో మైలు సెంటర్,నవలాకుల తోట, సుభాన్ నగర్ ప్రాంతంలో ముగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముగింపు సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి పనుల పేరుతో రహదారులను ధ్వంసం చేయడంతో సామాన్య మానవుడు తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా నాశనం కావడం వల్ల దోమలు విజృంభిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల స్థలాలు 9 అంకణాలుగా పంపిణీ చేసి గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు రుణంగా మంజూరు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పనులు గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది పెంపుదల చేస్తూ చట్టం తీసుకురావడం విచారకరమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మతవిద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తుందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి, దానికి మద్దతిస్తున్న మన రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సిపిఎం రూరల్ కార్యదర్శి ఐత్తం కష్టయ్య అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. దళిత ,గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని, విద్య, వైద్యం ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి అబ్దుల్లా అజీజ్, రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండ ప్రసాద్ ,కిన్నెర కుమార్, మహిళా సంఘం రూరల్ కార్యదర్శి ఎస్‌కె షాహీనా బేగం, తదితర నాయకులు ప్రసంగించారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, ఎస్‌కె షంషాద్, ఎస్.కె రుబియా, శాఖా కార్యద ర్శులు ఎస్‌కె . కాలేశా, ఎండి సర్తాజ్, నాగరాజ్ రమణయ్య, లవన్ కుమార్ , హమాలీ వర్కర్స్ యూనియన్ రూరల్ కార్యదర్శి బి. అంజిరెడ్డి, సుబ్బారెడ్డి ,రఫిక్ బాయ్ ,రియాజ్ ,నీలకంఠం, రమణమ్మ ,సురేష్ , కష్ణమూర్తి ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు

అంగన్‌వాడీల ధర్నా

నెల్లూరు : ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన సెల్‌ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని, ఆ పనిచేయనివాటిని అందజేయాలంటూ అంగన్‌వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకురాలు ఎస్‌కె రెహనాబేగం మాట్లాడారు. ఈ నెల 21 నుంచి సంబంధిత శాఖ పేరుతో గర్భిణులు , బాలింతలకు టిహెచ్ఆర్ పంపిణీ చేయాలని, పూర్తి వివరాలు ఎఫ్ఆర్ ఎస్ యాప్‌లో నమోదు చేయాలని సూచించిందన్నారు. ఆ సంబంధించి అంగన్‌వాడీలకు ఫోన్లు అందజేసిందన్నారు. ఆ ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల అంగన్‌వాడీలు తమ విధులను సక్రమంగా , ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పూర్తి చేయలేక ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, ఎస్‌కె షాహీనా బేగం, సంపూర్ణ, నాగభూషణమ్మ, కామాక్షమ్మ, మల్లెమ్మ, కుమారి, కళ్యాణి, శ్రీదేవి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నెల్లూరు : జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించి ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడాలని ఎపి మధ్యాహ్నభోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఈ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనాబేగం మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా రకరకాల పద్ధతిలో మధ్యాహ్న భోజన మెనూను అమలు చేసేందుకు ప్రభుత్వం చెల్లిస్తున్న నగదు సరిపోవడం లేదన్నారు. వంట గ్యాస్ ధర పెరగటం, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. మెనూ ప్రకారం భోజన ఏర్పాటు చేసేందుకు ప్రతి విద్యార్థికి అధనంగా రూ.20లు చెల్లించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు టి.యశోదమ్మ, సుదర్శనమ్మ, శారదమ్మ, సునంద, రమణమ్మ, ఎ.అన్నపూర్ణమ్మ, జయలక్ష్మి, రాములమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు : గత ఎన్నికల సమయంలో వైసిపి నాయకులు ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు, స్కిల్డ్, సెమిస్కిల్డ్ కార్మికులకు వేతనాలు అందజేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు వీఆర్సీ గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనర్సయ్య పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న వారిలో నూటికి నూరు శాతం దళితులు గిరిజనులేనన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఫర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని విస్మరించారన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వకుండా కనీసం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కార్మికులకు వేతనాలు అందజేయడం లేదన్నారు. దినసరి కూలీలుగా పనిచేస్తున్న వారిని మున్సిపల్ కార్మికుల గా గుర్తించాలన్నారు. ఇప్పటికైనా పర్మినెంట్ చేస్తామన్న హామీని అమలు చేయాలని, లేదంటే సమ్మెలోకి పోయేందుకు కూడా వెనుకాడబోమన్నారు. కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, దేశ మూర్తి, సుజాత, సునీల్, కామాక్షమ్మ, వజ్రమ్మ, సలోమి, నాగేంద్ర, గురవయ్య, లోకేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి : భ.ని.కా

నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, సంక్షేమ బోర్డు నుండి ప్రభుత్వం తీసుకున్న నగదును వెంటనే జమ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ బోర్డును పునరుద్ధరించి ఆ బోర్డు ద్వారా తమకు రావాల్సిన నగదు తక్షణమే చెల్లింపులు చేయాలంటూ విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసనప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ తమ రెక్కల కష్టం మీద ఆధారపడి జీవనం సాగిస్తారన్నారు. రాష్ట్రంలో దాదాపుగా 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తేనే సెస్ రూపంలో సంక్షేమ బోర్డుకు నిధులు సమకూరుతున్నాయన్నారు. ఆ నిధులు భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే వినియోగించాల్సి ఉంటే ప్రభుత్వం దొడ్డి దారిన తన స్వలాభం కోసం వాడుకోవడం సిగ్గుచేటన్నారు. భవన నిర్మాన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి పెండింగ్ లోవున్న క్లాయిమ్ లు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలన్నారు. నాయకులు ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు సమనవేతనం చట్టప్రకారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల పెంచలయ్య, జె.చిరంజీవి, కె.చిరంజీవి బాలరాజు, ఎస్‌కె మిరామోద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు, పలువురు భవన నిర్మాణ రంగం కార్మికులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ప్రభుత్వ బ్యాంకు ఏర్పాటు చేయాలి : సిపిఎం

నెల్లూరు : వెంకటేశ్వపురం ప్రాంతంలో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం నగర నియోజకవర్గం సిపిఎం ప్రజా పోరుయాత్ర 53వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం సెంటర్లో 2వ రోజు ప్రజా పోరు యాత్రను ప్రారంభించారు. ఈ ప్రజా పోరు యాత్ర పెన్నా బ్రిడ్జి కింద ప్రాంతం, ఇస్లాంపేట, లక్ష్మీ స్ట్రీట్,అంబేద్కర్ నగర్, వాటర్ ట్యాంక్ ఏరియా నల్లకాలవ ఏరియా, విజయ డైరీ ఎదురుగా ఉన్న ప్రాంతం, గాంధీ గిరిజన కాలనీ ప్రాంతాలలో అన్ని వీధులలో తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ పాదయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ,నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ 53 , 54 డివిజన్లో పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, జనార్దన్ రెడ్డి కాలనీ, వెంకటేశ్వరపురం,గాంధీ గిరిజన కాలనీ ప్రాంతాలలో 50 వేల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారన్నారు. అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బ్యాంకును నవాబు పేటకు తరలించడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు53, 54 డివిజన్లో నివసించే ప్రజల ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా ఇళ్ల పట్టాలు లేనందువలన బ్యాంకు రుణాలు కానీ, వారసులకు ఆస్థి బదిలీ చేసే సందర్భంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నగర ఎంఎల్ఎ ప్రజలు అనేకసార్లు ఈ విషయాలు తెలియ జేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో పరిష్కారం అయ్యేంతవరకు దీర్ఘకాలిక పోరాటం కొనసాగిస్తామన్నారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి, పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, బీపీ నరసింహ, కత్తి పద్మ, ఎన్ వి సుబ్బమ్మ, శాఖా కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు,షేక్ జాఫర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి వేణు, జి శేషయ్య, డప్పు కళాకారులు పెంచలయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ ఉన్నారు.



నగర నియోజకవర్గ పరిధిలో సాగుతున్న యాత్ర

రెవెన్యూ సంస్కరణలతో మేలు : కాకాణి

పొదలకూరు : రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెవెన్యూలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, వాటి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని రైతుల చుక్కలభూముల సమస్యలను పరిష్కరించామన్నారు. పొదలకూరు తహశీల్దార్ వీర వసంత కుమార్, ఎంపిడిఒ నగేష్ కుమారి, మండల సర్వేయర్ లాలి వెంకటేశ్వర్లు ఉన్నారు. రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పోలీసులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇస్తానని చెప్పడాన్ని బట్టి చూస్తే ఆయనకు మతి భ్రమించినట్లుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు

రెవెన్యూ శాఖలో అవినీతిని అరికట్టాలి

ప్రజాశక్తి-కందుకూరు : రెవెన్యూ శాఖలో అవినీతిని అరికట్టి రైతులకు మేలు చేయాలని సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. రాళ్లపాడు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాకుమాను మాధవరావు మాట్లాడుతూ శ్యా మీరపాలెం విఆర్ఒ బీ మల్లేశ్వరి ఒక రైతు దగ్గర నుండి రీ సర్వేలో భూమిని నమోదు చేయడానికి నగదు తీసుకున్నారని, దీనిపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పరిస్థితి ఉందన్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య, నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, వైసిపి నాయకులు పులిచెర్ల సుబ్బారెడ్డి, కె వెంకటప్ప నాయుడు, టిడిపి నాయకులు బొల్లినేని నాగేశ్వరరావు, నల్లమోతు శ్రీహరి, బిజెపి నాయకులు జె రాఘవులు, కాంగ్రెస్ నాయకులు నరేష్,, రైతు నాయకులు నంబూరి సుధాకర్, షేక్ జిలాని, కూలి సంఘం నాయకులు ఎం సుభాన్ ఉన్నారు.

ఓటరు జాబితాపై అప్రమత్తం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : ఓటర్ల వెరిఫికేషన్ ద్వారా అక్రమాలను అరికట్టే అవకాశం ఉందని, కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాలని టిడిపి కందుకూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బిఎల్ఎలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జుల సమావేశంలో సోమవారం పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు పలు సూచనలు చేశారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ నాదెళ్ల వెంకట సుబ్బారావు ఉన్నారు.

విద్యుత్ విజిలెన్సు అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం విద్యుత్ విజిలెన్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట శ్రీనివాసరావు, కందుకూరు ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య ఆధ్వర్యంలో కందుకూరు మున్సి పాలిటీ పరిధిలో 32 బందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. తక్కువ లోడ్ కు సర్వీసు తీసుకొని అదనపు లోడు వాడుచున్న 81 సర్వీసెస్ కి రూ 3,50,000 అపరాద రుసుముగా విధించినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఫిష్ ఆంధ్ర, భూమి ఆర్గానిక్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెరైన్ సీ ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారులు కోరారు. సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శోభిక తో సీఫుడ్ ఫెస్టివల్ బ్రోచర్ ను ఆవిష్కరించి ఫుడ్ ఫెస్టివల్ గురించి వివరించారు. 11వ తేది నుంచి 13వ తేదీ వరకు నెల్లూరు లోని శ్రీ కస్తూరి దేవి గార్డెన్‌లో జరుగుతుందన్నారు.మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యస్. శ్రీనివాసులు, మత్స్య శాఖ సిబ్బంది నారాయణ, సిద్ధయ్య కళ్యాణ్ ఉన్నారు.

చాకిచర్లలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి- ఉలవపాడు : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉలవపాడు మండలం చాగి చర్ల పంచాయతీలోని సుబ్బరాయుడు సత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ మానుగుంట మహేందర్ రెడ్డి పాల్గొనారు. అర్హులందరికీ తక్షణమే సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ఎంపిడిఒ ఎల్ చంచమ్మ, తహశీల్దార్ బ్రహ్మయ్య ఉన్నారు.

చెట్ల నరికివేత సరికాదు

-తోటపల్లిగూడూరు : పాదాచారులకు, ప్రయాణికుల కు నీడనిచ్చే పచ్చని చెట్టుపై కొందరు గొడ్డలి వేటు వస్తున్నారు. మండలంలోని సౌత్ ఆము లూరు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్లో వున్న భారీ వ క్షాన్ని నిలువునా నరికి వేశారు. మండుటెండల్లో ఈ చెట్టు పా దాచారులకు, ప్రయాణికులకు చల్లని నీడను ఇస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరా వతం కాకుండా చూడాలంటున్నారు.

విఆర్ఎలకు కనీస వేతనం అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఎలు) కలెక్టరేట్ వద్ద సోమారం రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో అతి తక్కువ వేతనంతో పని చేసేది విఆర్ఎలు అన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ ఉన్న, ఏ ప్రభుత్వ పనులైన జరగాలంటే విఆర్ఎల పాత్ర కీలకమన్నారు. రీ సర్వే, బిఎల్ఓ డ్యూటీస్ వంటి పనుల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అటువంటి వీరు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో అలంకార్ సెంటర్ వీఆర్ఏల ధర్నా లో పాల్గొని తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపు విఆర్ఎలకు జీతాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చారన్నారు. ఆ హామీలను అమలు చేయాలన్నారు. విఆర్ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కె. పెంచల నరసయ్య, వీఆర్ఏ నాయకులు భాస్కర్, భాష, రమేష్, దుర్గయ్య, అంకయ్య, సీతమ్మ, రాకేష్, నారయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

రజకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వెంకటాచలం మండలంలోని కసుమూరు రజకవీధిలో రజకుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి గురవయ్య అధ్యక్షత వహించారు. మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ రజకుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైకిరిని ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రజక కార్పొరేషన్ ద్వారా ప్రతి రజక కుటుంబానికీ 90 శాతం సబ్సిడీతో లక్ష రూపాయలు రుణాలివ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కటికల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి, రేకుల గుంట అంకయ్య, తదితరులు అనేక విషయాలపై మాట్లాడారు, అనంతరం మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది, మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా ఓడూరు వెంకట కష్ణయ్య, అధ్యక్షులుగా పురేటి గురవయ్య, కార్యదర్శిగా పొట్టే పాలెం సుధాకర్, ఉపాధ్యక్షులుగా, దాచేపల్లి రమణయ్య, ముక్తిపాటి మాల్యాద్రి, సహాయ కార్యదర్శిగా వేముపాటి వెంకటేశ్వర్లు, మరో 12 మంది కమిటీ సభ్యులుగా ఎపి రజక వత్తిదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న మన్నూరు భాస్కరయ్య

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ 12/1 అల్లీపురం సచివాలయాన్ని మేయర్ స్రవంతిజయవర్ధన్ సోమవారం సందర్శించారు. సచివాలయంలోని ఇన్స్కక్షన్ రిజిస్టరు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిస్టర్లతో పాటు నోటీసు బోర్డులోని ప్రభుత్వ పథకాల ప్రచార పత్రాలను మేయర్ పరిశీలించారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో భారత జాతీయ గీతం రచయిత, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి మాట్లాడారు.ఉపాధ్యాయులు హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి

కందుకూరు : గద్దర్ మరణం ప్రగతిశీల ప్రజా స్వామ్య పౌరహక్కుల ఉద్యమానికి తీరని లోటు పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహ కూడలిలో ఆది వారం రాత్రి గద్దర్ మృతికి సంతాపం సూచికగా కొవ్వొత్తుల ను వెలిగించి మౌనం పాటించారు. కె మోహన్ రావు, బి.వి, పాలేట కోటేశ్వరరావు, గేరాచిరంజీవి, ముప్ప వరపు కిషోర్, బండి గోవింద్ దారా నరశింహం చార్వాక, చనమాల కోటేశ్వం రావు గడ్డం. వెంకట్రావు ఉన్నారు. గద్దర్‌కు పందలపాడులో ఎంఎస్‌పి, ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా వచ్చిన మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా నేతలు గౌడ్ పేరు కాంతారావు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : ప్రజా గాయకుడు గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పేర్కొన్నారు. గద్దర్ మృతికి సంతాప సూచికంగా మండలంలోని నరుకూరులో ఆయన చిత్రపటానికి ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, ట్రెజ రర్ శివ, గణేష్, చిన్న, బాషా, కనకయ్య, రోడ్డు మార్జిన్ పూల వ్యాపారస్తులు జయమ్మ, తు లసమ్మ, పోలమ్మ, భవన్ ని ర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు అన్నం పుట్టయ్య, వెంకట శేషయ్య, నరసయ్య ఉన్నారు.

అడ్మిషన్లలో జాప్యం సరికాదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష డిమాండ్ చేవారు. సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని ఓవైపు చెబుతూ అడ్మిషన్లను ప్రారంభించడంలో నత్త నడక కంటే నిర్లక్ష్యంగా ఉందన్నారు. పాలిసెట్ ద్వారా లక్షా 41 వేల మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు 1 లక్షా 20 వేల మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వారిలో కొంత మంది ఇతర రాష్ట్రాలకు వెళ్లడమో, ఇతర కోర్సుల్లో చేరడమో జరిగిందని తెలిపారు. నేటికి 76 రోజులు గడుస్తున్నా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంత తాత్సర్యం చేస్తుందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం, పాలిటెక్నిక్ అధికారులు వారంలోగా వెబ్ ఆప్షన్స్ ప్రారంభించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతమని హెచ్చరించారు.

ములుమూడిలో 'మహాశక్తి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ములుమూడి గ్రామంలో సోమవారం మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మునిసిపల్ ఛైర్మెన్ తాళ్లపాక అనురాధ.పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. . తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు .కార్యక్రమంలో ములుమూడి గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, ఎంపిటిసి ఝాన్సీ, మండల కో-ఆప్షన్ మెంబర్ మొహిద్దీన్, మండల వైస్-ప్రెసిడెంట్ మన్సూర్, అట్ల నరసయ్య, నూరా సాహెబ్, సొడెం భాస్కర్ రావు, కష్ణయ్య, మహ్మద్ రఫీ, పవన్, ఖాదర్ బాషా, ఆరీఫ్, తిపిరెడ్డి మమతా రెడ్డి, చేజర్ల కవిత పాల్గొన్నారు.



మహాశక్తి కార్యక్రమంలో మాట్లాడుతోన్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



చేనేతపై విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

చేనేతపై విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలని ఎపి చేనేత కార్మిక సంఘం(ఎఐటియుసి)రాష్ట్ర గౌరవాధ్యక్షులు పముజుల దశరథరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి డిమాండ్లతో కూడిన అర్జీ సమర్పించారు. పముజుల దశరథరామయ్య మాట్లాడుతూ ఆనాడు ఈస్టిండియా కంపెనీకి వ్యతిరేకంగా విదేశీ దుస్తులను వ్యతిరేకిస్తూ స్వదేశీ దుస్తులనే వాడాలని మహోన్నతమైనటువంటి ఉద్యమం జరిగిన రోజు అని తెలిపారు.. చేనేతపై విధించిన జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని, .నెల్లూరు గాంధీనగర్ వద్ద గల ఆప్కో స్థలం పరిరక్షించి చేనేత పార్కు ఏర్పాటు చేయాలని, .వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం ప్రతి చేనేత కార్మికునికి వర్తించేయాలనిడిమాండ్ చేవారు. చేనేతలకు కల్పించిన 11 రకాల రిజర్వేషన్లు కచ్చితంగా అమలు అమలు చేయాలన్నారు. ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, ఎపి చేనేత కార్మిక సంఘం (ఎఐటియుసి) అధ్యక్ష కార్యదర్శులు పముజుల హరి, కె.చైతన్య, ఎఐటియుసి రామరాజు, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో 'కాకాణి' నాటకాలు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రికాకాణి గోవర్ధన్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నారని, టిడిపి సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు నుంచి జనాన్ని తోలుకొచ్చి చేరికల పేరుతో హడావుడి చేస్తున్నారన్నారు. జగన్ గాలికి గెలిచిన కాకాణి పని ఇక అయిపో యిందన్నారు. సర్వేపల్లిలో 1994 నాటి ఫలితాలు పునరావతం కాబోతున్నాయన్నారు. కాకాణి సభలో 100 కుర్చీలు లేవు..200 మంది జనం లేరు..500 మంది చేరారని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ముత్తుకూరు సెంటర్ సాధారణంగా ఆదివారం రెండు వేల మంది జనం ఉంటారు..కానీ సభా ప్రాంగణంలో 200 మంది కనిపించలేదన్నారు. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాలకు చెందిన యువకులను తీసుకొచ్చి ఓ కామెడీ చేసి స్థానికులను అలరించారన్నారు. సర్వేపల్లిలో దిక్కులేక నెల్లూరు నుంచి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి జనాన్ని తీసుకొచ్చి షో చేశారని విమర్శించారు.



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని మొగిలిచర్ల మన్నేరు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను, ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ ఆవుల వెంక టేశ్వర్లు సోమవారం ఉదయం 7గంటల ప్రాంతంలో దత్తాత్రేయ స్వామి దేవాలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు.3 ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు.

కార్యాలయాల వద్ద పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రభుత్వ కార్యలయాల వద్ద చెత్తా చెదారంతో అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ అధికారులు రోజు చూస్తున్నారు తప్ప చెత్తను తొలగించడానికి ఎలాంటి చర్యలు తీసు కోవడంలేదు. స్థానిక ఎంపిడిఒ కార్యలయం వద్ద, తహశీల్దా కార్యలయం వద్ద, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎదురుగా చెత్త వేస్తున్నారు. తొలగించకపోవడంతో చెత్త రోడ్డు పైకి వస్తుండటంతో కార్యలయాలకు వివిధ పనులు కోసం వచ్చే ప్రజలు అపరిశుభ్రతపై పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ కార్యయాల వద్ద పడేసిన చెత్తను తొలగించి కార్యాలయాల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.



కేబుల్ వైరు చోరీ

గుడ్లూరు : మండలంలోని మొగుల్లూరు గ్రామానికి చెందిన హనుమంతు, మరో రైతుకు చెందిన ఆరు మోటార్ పంపు సెట్లకు సంబంధించి సుమారు రూ. 25 వేల విలువైన కేబుల్ వైరు చోరీకి గురైనట్లు గుడ్లూరు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. గుడ్లూరు సమీపంలో ఉన్న ఉప్పుటేరు దగ్గర మరో విలువైన కేబుల్ వైరు చోరీకి గురై వారం రోజులు గడవక ముందే మళ్లీ మండలంలోని మొగుళ్లూరు రైతులకు చెందిన 6 పంపు సెట్లకు సంబంధించిన కేబుల్ వైరు చోరీకి గురికావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆరోగ్య శ్రీ పథకం ఏర్పాటులో

ఎంఆర్‌పిఎస్ ఉద్యమం కీలకం

కందుకూరు : మహాజన సోషలిస్ట్ పార్టీ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. పందలపాడు గ్రామంలో ఎంయస్‌పి, ఎంఆర్‌పియస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామములోని ఎంఆర్‌పిఎస్ జెండా దిమ్మె వద్ద ఆరోగ్యశ్రీ పథకం సాధన దినోత్సవాన్ని నిర్వహించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాట్లాడుతూ 2004 ఆగస్టు 7వ తేదీన జరిగిన గుండె జబ్బుల నిరుపేద బాలల ఉద్యమంతో ఉమ్మడి ఎపిలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో ఆనాటి ప్రభుత్వం మీద అలుపెరగని పోరాటం చేసి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించినట్లు తెలిపారు. ఆ ఉద్యమం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోసాగించినట్లు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్. గౌడపేరు కాంతారావు , కోటయ్య మాదిగ, కిషోర్ మాదిగ, నరేష్ మాదిగ రాజేష్, నవీన్ మాదిగ పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పంపిణీకి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు : వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో నిర్మించిన ఎపిటిట్కో (జిప్లస్3) ఇళ్ల కోసం ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ పిలుపు నిచ్చారు. సోమవారం కమిషనర్ తన ఛాంబర్‌లో విలేకరల్తఓ మాట్లాడారు.

పోషకాహార కిట్లు పంపిణీ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రం బిసి కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్లో గర్భిణులు, బాలింతలకు సోమవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సూపర్‌వైజర్ రాధా అందజేశారు. ప్రభుత్వం అందించే బాలామృతం, పౌష్టికా హారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె లబ్ధిదారులకు సూచించారు. అంగన్ వాడీ టీచర్లు చంద్రకళ, స్వప్న, శాంతమ్మ, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని ఎస్‌టి కాలనీలో సోమవారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు సిడిపిఒ మాదాల పద్మావతి మాట్లాడుతూ నవ జాత శిశువుకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యాన్ని రోగనిరోధక శక్తిని పెంపొదిస్తాయని, ప్రతి తల్లీ తమబిడ్డలకు తల్లిపాలు అందించాలన్నారు. అంగన్‌వాడీలు నాగమణి, సునీత, కె.భాగ్యమ్మ, పి.భాగ్యమ్మ, సల్మా, తదితరులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని భోగ్యంవారిపల్లెలో మంగళవారం తల్లిపాల వారోత్సవం సూపర్‌వైజర్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ గర్భిణులకు, బాలింతలకు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటరమణయ్య, మహిళా పోలీస్ లక్ష్మి, గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ ఆధ్వర్యంలో ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టత, ఉపయోగాలను వివరించారు. వెంగళరావునగర్ అర్బన్‌హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రమ్య మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, ఎ.ఎన్.ఎమ్,కౌశల్య, పి.హెచ్.సి కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ కళావతి, ఆషావర్కర్ దయామణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని తాళ్లపాలెం గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలత పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ప్రశాంతి, సచివాలయ ఎఎన్ఎం కామేశ్వరీ, ఆశవర్కర్ సరిత, సీతారామమ్మ, తిరుపతమ్మ, అరుణ, ఉషా, జ్యోతి, మల్లేశ్వరి, జానకి, తదితరులున్నారు.

చక్రాల కుర్చీ బహూకరణ

ప్రజాశక్తి-కావలి : ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి బస్టాండ్‌కు వచ్చే వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం జాతీయ స్థాయి దివ్యాంగ సంస్థ 'సక్షం' కావలి శాఖ ప్రతినిధులు "చక్రాల కుర్చీ" బహూకరించారు. సోమవారం 'సక్షం' రాష్ట్ర శాఖ సంఘటనా కార్యదర్శి కృష్ణమోహన్ చేతుల మీదుగా చక్రాలకుర్చీని అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబుకు అందజేశారు. కార్యక్రమంలో సక్షం రాష్ట్ర కోశాధికారి రావిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కె.మాధవరెడ్డి, కార్యదర్శి రంగయ్య, నేత్ర ప్రముఖ్ వై.లక్ష్మీనారాయణ, కావలి శాఖ ప్రతినిధులు మంగళగిరి వేణుగోపాల రావు, నాగమణి, ఆర్‌టిసి సిబ్బంది ఎం.రామకృష్ణ, డి.రవిప్రకాష్, ఎస్‌కె.మస్తాన్, కెవి.రమణయ్య, పివి మోహనరావు, పి.వెంకటాచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడికి చేయూత

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్‌లోని ఒక వికలాంగునికి కాపు, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒక ట్రయిల్ బస్సా, నెలకు సరిపడా చిల్లరసామాను, రూ.150 నగదును వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య మాట్లాడుతూ పేదవారికి సహకరించేందుకు సంఘం ఎప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆకూరి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వరిపైరు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని కరటంపాడు, ఎన్నవద గ్రామాలలో సోమవారం వరి పైరును జిల్లా వనరుల కేంద్రం జిల్లా ప్రాజెక్ట్ అధికారి (డిపిడి) జి.శివన్నారాయణ ఆధ్వర్యంలోని శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త పి.మధుసూదన్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి.విజయ్ కుమార్ నాయక్ గ్రామాలలోని వివిధ వరిపైరు పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనల సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకుల వి.దేవసేనమ్మ, మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు, వివిఎల ఎస్.కె.యస్దాని, ఐ.టిఏ.వ.తదితరులు పాల్గొన్నారు.

కళానిలయం ఆధ్వర్యంలో వేడుకలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్లో ఉన్న సంయుక్త నృత్య కళా నిలయం వ్యవస్థాపకురాలు నృత్య శిక్షణ ట్రైనర్ గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో 15వ తేదీన మధ్యాహ్నం 4 గంటలకు కావలి పెన్షనర్ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంయుక్త నృత్య కళా నిలయం కార్యదర్శి గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ కార్యక్రమంలో దేశభక్తి గీతాలు, సామాజిక అవగాహన సంబంధించిన నృత్యాలు చేసేందుకు నమోదు చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్ 9966568368 అని తెలిపారు.

సచివాలయంలో ఎంఎల్ఎ తనిఖీ

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలంలోని గౌరవరం సచివాలయంలో సోమవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, ఎంపిడిఒ ఎవి మోహన్, బాబుల్, శ్రీధర్, గ్రామ సర్పంచ్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-కావలిరూరల్ : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కారం మార్గం చూపుతామని తహశీల్దారు మార్గదర్శి తెలిపారు. కార్యక్రమంలో మండలఅధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్, ఎంఎంఎస్‌ల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం సోమవారంపట్టణంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ విగ్రహం వద్ద నిర్వహించారు. అత్మీయులను యేసురత్నం మాదిగ, చేవూరి కిరణ్ మాదిగ జి.జానకిరామ్, కె.శివయ్య మాదిగ, సిహెచ్.వరప్రసాద్ మాదిగ, మనోజ్, నాను.నారాయణ, సామేలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి ఎస్ఐగా ఆదిలక్ష్మి

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి నూతన ఎస్ఐగా పి.ఆదిలక్ష్మి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వీరేంద్రబాబు నెల్లూరులోని నవాబుపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. మండల వైసిపి రైతు విభాగం అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, గండు రఘురామిరెడ్డి, 9వ మైలుకు చెందిన గంగపట్ల మాలకొండయ్య, బి.కె.అగ్రహారంకు చెందిన వల్లెపు ఏడుకొండలు, చింతలపాలెం ఉపసర్పంచ్ గుమ్మలపల్లి సుబ్బారావు తదితరులు ఎస్ఐకు పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి ఎన్‌జిఒ సంఘం 21వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 21, 22 తేదీలలో విజయవాడలో జరగనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రివర్గం పాల్గొంటారని, అందుకు సంబంధించిన గోడపత్రికలను సోమవారం పట్టణంలోని అభిరామ్ హాస్పిటల్ అధినేత మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రముఖ డాక్టర్ కె.వి.(శ్రావణ్) కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జిఒ అసోసియేషన్ ఆత్మకూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు బి.శైలజా, బి.చంద్రశేఖర్, ట్రెజరర్ సుధీర్, ఉపాధ్యక్షులు కె.ఉత్తయ్య, కె.గోవర్ధన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.వి.సుబ్బయ్య, సోమశిల ప్రాజెక్ట్ జాయింట్ సెక్రటరీ జి.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

సంజీవని ఆరోగ్య రథం సేవలు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని కావలి మస్తాపురం పోలేరమ్మ చెట్టు వద్ద సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఆనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాకర్ల సురేష్ వెంట మధు, మాలేపాటి జనార్ధన్ నాయుడు, నంబూరి ప్రవీణ్‌చౌదరి, గాలి రమేష్, నంబూరి సునీల్, రుద్రపాటి రమణయ్య, మాలేపాటి ఏడుకొండలు, మాలేపాటి సత్యనారాయణ, అంబటి హరిప్రసాద్ నాయుడు, బెల్లంకొండ శ్రీహరి, తాళ్లూరి రమేష్, గొల్లపూడి ప్రసాద్ నాయుడు, గన్నవరపు శ్రీనివాసులు, రాయపాటి శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అమ్మ హెల్ప్ ఇన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 12వ తేదీ మహారాష్ట్రలో నాసిక్ నేషనల్ పోటీ జరుగుతున్న సందర్భంగా సాయి అనే విద్యార్థి ఈ నేషనల్‌కు ఎంపికకావడంతో అతనికి దారి ఖర్చులు, డైట్ సంబంధించి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ డెవలప్‌మెంట్ ఆర్గనైజర్ ఆనంద్ మాట్లాడుతూ ట్రస్ట్ ఎవరైనా దాతలు సాయం చేయాలనుకుంటే 92469 99994కి ఫోన్ చేసి సాయం చేయగలరని తెలియజేశారు. కార్యక్రమంలో ఇలాహి, పఠాన్ ఖదీర్, యువ, ఆసిఫ్, అంజి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి రూరల్

పట్టణంలో అనేక ఏరియాల్లో ప్రభుత్వ స్థలాలలో ఇళ్లు నిర్మించుకొని సుమారు 30, 35 సంవత్సరాల నుండి నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇచ్చి గట్టి ఇళ్లు కట్టించాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఒ శీనా నాయక్‌కు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మాట్లాడుతూ పేదలు ఎన్నోసార్లు అధికారులకు ప్రభుత్వాలకు పట్టాలు ఇవ్వమని తెలియ జేసినప్పటికీ పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదదన్నారు. సుమారు 30, 35 సంవత్సరాలుగా పట్టణంలో చెరువు కట్ట గిరిజన కాలనీ, శివరామ సుబ్బయ్య కాలనీ, పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు, వెంగళరావు నగర్, తుఫాన్ నగర్ ఇంకా మరికొన్ని ప్రాంతాలలో వందలాదిమంది నిరుపేదలు నివాసం ఉంటున్నారని తెలిపారు. కొంతమందికి ఎలాంటి వసతులు లేకపోయినా గత్యంతరం లేక అక్కడే నివాసాలు ఉంటు ఎన్నో



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించటం లేదని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న పేదలకు అక్కడే ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు 225 జిఒ తీసుకొచ్చిందన్నారు. ఆ జిఒను ప్రజలు మర్చిపోయే వరకు ఇళ్ల పట్టాలు ఇచ్చే పరిస్థితి కనపడటం లేదన్నారు. నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీగా ఎన్నిసార్లు అధికారులను అడిగినప్పటికీ ఏదోక సాకును చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్నారని, ఇది చాలా అన్యాయమన్నారు. ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారులు పట్టి పట్టనట్లుగా ఉంటున్నారని పేదలు ఎన్నో పోరాటాలు చేసిన అధికారులకు మాత్రం కనువిప్పు కలగట్లేదని ఇది చాలా దుర్మార్గమైన విషయమని ప్రజలకు సేవ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు చెబుతున్నారని అయినా ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. ప్రచార ఆర్భాటలకే పరిమితి అని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం త్వరలో ప్రజా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణ మోహన్, జి.మధు సూధన రావు, పి.పెంచలనరసింహ, సిపిఎం నాయకులు వి.బాబురావు, తలపల రత్నం, బి.కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపును తరలించాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు దగ్గర్లో ఉన్న మద్యం షాపును స్కూల్‌కు దూరంగా తరలించాలని స్కూల్ యాజమాన్యం, మహిళా టీచర్లు విద్యార్థులు సోమవారం స్పందనలో ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ కరుణకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగులపాడు రోడ్డులో ఉన్న శ్రీమన్నారాయణ స్కూలు స్థాపించిన తర్వాత తమ పాఠశాలకు దగ్గరలో మద్యం షాపును ఏర్పాటు చేశారని తెలిపారు. మద్యం షాపు ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి స్కూలు కాంపౌండ్ చుట్టూ చెట్ల కింద రోడ్లమీద గుంపులుగుంపులుగా మందు బాబులు మందు తాగుతున్నారని తెలిపారు. దీనివల్ల పాఠశాల



వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు అక్కడ చేసే కార్యకలాపాలు విద్యార్థులకు కనిపిస్తూ ఉంటాయన్నారు. లేడీస్ స్టాఫ్ విద్యార్థులు స్కూలుకి రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉంది కాబట్టి స్కూలుకు దూరంగా మద్యం షాపును తరలించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మహిళా టీచర్లు వి.లక్ష్మి, వి.ఉషారాణి, డి.శశికళ, విద్యార్థులున్నారు.

అర్జీదారులకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దాదాపు 60మంది అర్జీదారులకు భోజనపొట్లాలు, మజ్జిగ, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు కలికి శ్రీహరిరెడ్డి, డాక్టర్ కె.మాధవరెడ్డి, మంగళగిరి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయం



ప్రజాశక్తి-కావలి : శంభుని కాపులకు ఎస్‌సి హోదాలో సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయమని, శాసనసభ్యుల ద్వారా అధికారులపై ఒత్తిడి చేయడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ జిల్లాలో తీరప్రాంత గ్రామాల్లో అక్కడ కృడ శంభునికాపులు అనేవారు మద్రాస్ వంటి తీరప్రాంతాల్లో నుంచి ఉన్నారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో ఉన్నారని వారికి గతంలో జిఒ నెంబర్ 85 తీసుకొని వచ్చి ఎస్‌సి సర్టిఫికెట్లు తీసుకోవడం జరిగిందన్నారు. తద్వారా ఉద్యోగాలు కూడా కొందరు పొందారని ఆరోపించారు. గ్రామాల్లో శాసనసభ్యులు పర్యటిస్తూ శంభుని కాపులు రెడ్లు, వారికి గతంలో రద్దు చేసిన వానిని పునరుద్ధరించి వారికి సర్టిఫికెట్లు జారీ చేయించడానికి అన్ని ప్రయత్నాల్లో ఉన్నారని, కలెక్టర్, ఆర్‌డిఒతో మాట్లాడాలని హైకోర్టులో కూడా పిటిషన్ వేశానని, టీవీల ద్వారా ప్రచారం చేస్తున్నారని తెలియజేశారు. గతంలో కూడా ఒక శాసనసభ్యులు చేసి అభాసుపాలు చేశారని తెలిపారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డి దళితులైన మాల, మాదిగలు నోరుకొట్టడం తీరప్రాంత గ్రామాల్లో మంచి ఆర్థిక బలం ఉన్న వారికి సర్టిఫికెట్ ఇప్పిస్తాననడం సరికాదని తెలియజేశారు. ఏ రాజకీయ నాయకుడైనా ఎన్నికల ముందు అలాంటి జిమ్మిక్కులు చేయడం సహజమేనని తెలియజేశారు. రాజ్యాంగపరంగా చట్టపరంగా వ్యవహరించాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, జాషువా, రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సాగు నీరందించాలని నిరసన

ప్రజాశక్తి-జలదంకి : సోమశిల కాలువ చెంతనే ఉన్న పొలాలకు సాగునీరు అందక, నోటి దగ్గరకు వచ్చిన పంట ఎండుతుండడంతో రైతన్నలు కావలి, ఉదయగిరి రోడ్డుపై చిన్నక్రాక బ్యాలెన్స్ రిజర్వాయర్ ఇన్‌పాల్ వద్ద రోడ్డు మీద కూర్చొని సోమవారం నిరసనకు దిగారు. సాగునీరు ఇచ్చి, పంటలు కాపాడాలంటూ నినాదాలు చేశారు. రోడ్డుపై కిలోమీటరుకు పైగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న జలదంకి తహశీల్దారు సిహెచ్ పద్మావతి, జలదంకి నూతన ఎస్ఐ పి.ఆదిలక్ష్మి హుటాహుటిన రైతుల నిరసన కార్యక్రమం దగ్గరకు వచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీనివ్వడంతో రైతన్నలు నిరసనను విరమించారు. కార్యక్రమంలో రైతులు పులి మాల్యాద్రి, కృష్ణారెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. దాదాపు 500 మందికి పైగా రైతులు రోడ్డుపై బేటాయించారు.

అబ్జర్వర్‌గా చెంచలబాబు యాదవ్



ప్రజాశక్తి-ఉదయగిరి : సత్తెనపల్లి యువగళం పాదయాత్రకు అబ్జర్వర్‌గా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్‌ను నియమించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర బహిరంగ సభకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెంచలబాబుయాదవ్‌ను అబ్జర్వర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. అత్యధిక బిసి వర్గంలోని ఉదయగిరి టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి చెంచల బాబును నియమించడం పై నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి వార్డులకు నామినేషన్లు

ప్రజాశక్తి కోవూరు : మండలంలోని రెండు పంచాయతీ వార్డులకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు. ఇనమడుగు 11వ వార్డు, పాటూరు రెండవ వార్డుకు 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ నామినేషన్లు 10వ తేదీ వరకు జరగనున్నాయని ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. నామినేషన్ల సమయంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ శాఖను చూడాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

రెవెన్యూ సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో శ్రీధర్ గార్డెన్స్‌లో 10వ తేదీన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యే రెవెన్యూ, వలంటీర్ల సదస్సులను జయప్రదం చేయాలని జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య అన్నారు. సోమవారం ఆత్మకూరులోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దశాబ్దాలుగా సమస్యలు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యలను ఒక్క జిఒతో పరిష్కరించారని, చుక్కల భూముల సమస్యలు పరిష్కారమైన రైతులకు ధృవీకరణ పత్రాలు అందచేసేందుకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వస్తున్నారని వివరించారు. ఉదయం 10 గంటలకు జరిగే రెవెన్యూ సదస్సుకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నుంచి చుక్కల భూముల సమస్యలు పరిష్కారమైన రైతులు, కార్యకర్తలు, గృహ సారథులు తప్పక హాజరయ్యే విధంగా చూడాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 8 సచివాలయాల పరిధిలోని గృహసారథులు,



మాట్లాడుతున్న సిహెచ్ ఆదిశేషయ్య

సచివాలయ కన్వీనర్లు మధ్యాహ్నం 3 గంటలకు శ్రీధర్ గార్డెన్స్‌లో జరిగే సమీక్షకు తప్పక హాజరుకావాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడు బేషరతుగా పోలీసులకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రాజెక్టులపై యుద్ధభేరితో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు అన్ని ప్రాంతాల వారి మధ్య విద్వేషాన్ని రగలిస్తున్నారని తెలిపారు. స్థానికంగా టిడిపి కార్యకర్తలను రెచ్చగొడుతూ దాడులకు ఉసిగొల్పుతూ తనను రాజకీయంగా పాతాళానికి తొక్కేసిన రాష్ట్ర ప్రజలపై అభద్రతాభావంతో ఇలా బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీనివల్ల గాయపడిన ప్రతి పోలీసు సోదరుడికి ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పాలని వైసిపి జిల్లా మాజీ ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్య నాయుడు, మహబూబ్ బాషా, దగ్గుమాటి శివకోటరెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, సయ్యద్ జమీర్, నలిశెట్టి సీనయ్య, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులు



ప్రజాశక్తి-కావలి : ప్రజాగాయకుడు, విశ్వోదయ గౌరవ జీవిత సభ్యత్వ (2014) గ్రహీత గద్దర్ మృతికి స్థానిక జె.బి. డిగ్రీ కళాశాలలో సోమవారం సంతాప సభ నిర్వహించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ తన పాటలతో లక్షలాది మంది ప్రజల గొంతుకలో నిలిచారన్నారు. వందలాది పాటలను రచియించి, తన గాత్రంతో అణగారిన ప్రజలకు ఆత్మవిశ్వాసం కలిగించారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ గతంలో ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో 2014లో ఎం.ఎం. హాల్‌లో ఎన్నో పాటలు పాడి, కావలి ప్రజలను అలరించారన్నారు. తెలుగు అధ్యాపకులు పి.నారాయణ గద్దర్ పాటలను పాడి గద్దర్‌ను గుర్తు చేశారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకరరెడ్డి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ప్రజా గాయకుడు, పాటను చిరునామాగా చేసుకున్న వాగ్గేయకారుడు గద్దర్ ఆదివారం హైదరాబాద్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతూ మరణించారు. వారి మరణం పట్ల సి.పి.ఐ (ఎంఎల్) నెల్లూరు జిల్లా కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తపరుస్తున్నదని జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గద్దర్‌కు సంతాపం ప్రకటిస్తున్నామన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో తెలంగాణా సాయుధ పోరాటయోధుడిగా గద్దర్ కీలక పాత్ర వహించారని మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. సోమవారం ప్రజా గద్దర్ మృతికి సంతాప సభను బోగోలు మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి మాట్లాడారు. కార్యక్రమంలో మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్‌కె అన్వర్ భాషా, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య, ఎస్.కె.అహ్మద్, హుస్సేన్, కార్తీక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో అంబేద్కర్ ఇండియా మిషన్ కావలి డివిజన్ అధ్యక్షులు కట్టిపల్లి.సింహాద్రిరావు ఆధ్వర్యంలో దళితుల ముద్దుబిడ్డ ప్రజాయుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్టిపల్లి. సింహాద్రి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం ప్రజా గాయకుడు గద్దర్ చేసిన పోరాటాలు మర్చిపోలేమని తెలిపారు. అంబేద్కర్ ఇండియా మిషన్ తరపునా కావలి డివిజన్‌లోని అన్ని మండలంలో గద్దర్ మృతికి సంతప సభలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అభిషేక్, శ్రీకాంత్, పెంచలయ్య, జాషువా పాల్గొన్నారు.

ఎరుకలయ్య వర్ధంతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో ఎరుకలయ్య 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి కుటుంబసభ్యులు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం తరపున మండలంలోని నిరుపేదల కోసం నిరంతరం పోరాడిన యోధుడని కొనియాడారు. ఆయన మండలంలో జరిగిన అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, చిన్నయ్య, భార్య గురవమ్మ, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నిందితులపై కేసు నమోదు

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని సిద్దేశ్వరం అటవీ ప్రాంతంలో దుప్పిని వేటాడి చంపిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఉదయగిరి అటవీశాఖ రేంజ్ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఆయన వివరాలు తెలుపుతూ.. ఆదివారం రాత్రి సిద్దేశ్వరం అడవులలోని చాకిరేవు డొంక వాగు వద్ద పలువురు అడవి దుప్పిని చంపి భాగాలు పెట్టుకునేందుకు పంపకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తమ సిబ్బంది ఘటనా ప్రదేశంపై దాడి చేశామన్నారు. ఆ ప్రాంతంలో నిర్జీవమై పడి ఉన్న దుప్పిని వదిలి నిందితులు పరారయ్యారని తెలిపారు. వారిలో కొనిశెట్టి మురళి, గోపి నరసింహులు, భూమయ్య గారి రమణయ్య, యామనబోయిన గురవయ్య, కటారి లక్ష్మయ్యలుగా గుర్తించి వారిపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ పశువైద్యాధికారి చేత పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టామని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

తహశీల్దారు కార్యాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం

సంగం తహశీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ సందర్శించారు. కార్యాలయంలో పలురకాల రికార్డుల గురించి తహశీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. రెవెన్యూ అంశాలను తెలుసుకునేందుకు రావడం జరిగిందని ఆమె తెలిపారు.

9నుంచి 'నేల తల్లికి నమస్కారం'

ప్రజాశక్తి-ఉదయగిరి



ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నా భూమి దేశం నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మల్లికార్జునరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్ల పూర్తయిన సందర్భంగా పంచాయతీల్లో రోజువారి ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మొక్కలు నాటడం శిలాఫలకాలు ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి, శ్రీనివాసులు, చినబాబు, నాగూర్ భీ, చంద్రశేఖర్, కరీముల్లా తరులు పాల్గొన్నారు.

వామ్మో.. గ్రామ సింహాలు

- భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పట్టణంలో కుక్కలతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. దారిని వెళ్లే పాదచారులను, ద్విచక్ర వాహనదారులను తరిమి తరిమి కరుస్తున్నాయి. ఇవి ద్విచక్ర వాహనాల వెంట పడుతూ తరిమి తరిమి కరుస్తున్నాయి. స్కూళ్లకు వెళ్లే చిన్నపిల్లలను, వృద్ధులను కరుస్తున్నాయి. వీటి భారీ నుంచి రక్షించాలని పంచాయతీ కార్యదర్శిని పలువురు కోరుతున్నారు.

కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలి

చంద్రయ్య రిటైర్డ్ ఎంప్లాయి:చిన్నపడుగుపాడు

ఉదయాన్ని వాకింగ్‌కు వెళుతుంటే మూడు కుక్కలు నన్ను వెంబడించి కరిచాయి. అసలే సుగర్ పేషెంట్‌ను. ఇవి కరవడంతో ఇంకొంచం ఇబ్బందులకు గురయ్యాను. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిని దూర ప్రాంతాలకు తరలించాలి.

కుక్కల బారి నుంచి రక్షించండి

అప్పల రాజ్యలక్ష్మీ, గృహిణి -కోవూరు



ద్విచక్ర వాహనంలో భార్య భర్తలం వెళుతున్నాం. వెనుక సీట్లో కూర్చొన్న నన్ను రెండు కుక్కలు వెంబడించి కరిచాయి.బైక్‌పై నుంచి పడిపోవాల్సిన ప్రమాదం తప్పింది. వీటి బారి నుంచి రక్షించాలని సంబంధిత అధికారులను కోరుతున్నాం.

భయమేస్తుంది.. రమేష్, విద్యార్థి, కోవూరు

స్కూల్‌కు వెళుతుంటే రెండు కుక్కలు పరుగెత్తుకొని వచ్చి కింద పడేసి కరిచాయి. దీంతో స్కూల్‌కు వెళ్లాలంటే భయమేస్తుంది. వీటిని దూర ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలేయాలని కోరుతున్నాను.

పలుచోట్ల వైసిపి నాయకుల నిరసన



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో వైసిపి కార్యకర్తలు సోమవారం రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుంగనూరులో తెలుగుదేశం కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా అరాచకాలు సృష్టించే ప్రయత్నం చేశారని ఇందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వైసిపి నాయకులు తెలిపారు. మండల కన్వీనర్ గురవారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్‌పిటిసి రావెల నాగేంద్ర, సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్య, వైస్ ఎంపిపి దేవరబోయిన మధు, ముల్లంగి శ్రీను, బూత్ కన్వీనర్ మానం మస్తానయ్య, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : పుంగనూరులో టిడిపి నేతలు వైసిపి కార్యకర్తలపై దాడి చేసిన ఘటనకు నిరసనగా మండల వైసిపి కన్వీనర్ చేవూరు జనార్ధన రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. జలదంకి స్థానిక బస్టాండ్ సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించగా టిడిపి తీరును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చేవూరు జనార్ధన రెడ్డి మాట్లాడుతూ వైసిపి తలుచుకుంటే రాష్ట్రంలో టిడిపి అడ్రస్ గల్లంతు అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి, మండల సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, మండల రైతు విభాగం అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, చామదల సచివాలయాల కన్వీనర్ వంటేరు చిన్న లక్ష్మీనరసారెడ్డి, నాయకులు గుర్రం జగ్గయ్య నాయుడు, పసుపులేటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : చిత్తూరు జిల్లా పుంగనూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసిపి కార్యకర్తలపై దాడికి పాల్పడి, అడ్డుకోబోయిన పోలీసులపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడడం హేయమైన చర్యగా భావిస్తూ సోమవారం ఉదయగిరిలో నల్ల బ్యాడ్జీలతో వైసిపి నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యల వల్లే దాడులు జరిగాయంటూ మండిపడ్డారు. జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచులు, కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, గౌస్ మొహిద్దీన్, ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతయ్య, సుభహన్, కో ఆప్షన్ సుభాని, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, వీరారెడ్డి వెంగళ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఎందుకు చంద్రబాబు నాయుడు చూస్తున్నాడని వైసిపి మాజీ మండల కన్వీనర్ కాటన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం పుంగనూరు ఘటనకు నిరసనగా చిన్ని రవీంద్ర ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ఆ పార్టీ శ్రేణులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎడ్లపల్లి రమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, బొబ్బరాజు కమలాకర్, వెంకటేశ్వర్లు, సచ్చివోలు ఎంపిటిసి లెక్కల రమణయ్య, రణమాల ఉపసర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.